# వ్యసనం...

రచన :
శ్రీ రేగులపాటి కిషన్ రావు.

(గత సంచిక తరువాయి)

నా పెదవులు నీ పెదవులతో...

'స్నేహం చేశాక సిగరెట్లు మానుతావన లేదూ?'

'అన్నాను'

'అన్నాను' వెక్కిరించి అన్నాను. 'అన్న మాట నిలబెట్టుకునే అలవాటు లేదా మీకు?'

'ఉంది'

'అయితే నెల రోజుల్లోపల సిగరెట్లు త్రాగడం పూర్తిగా మానుకోవాలి లేకపోతే సిగరెట్ల తయారీ వ్యతిరేకోద్యమం లేవదీసి సిగరెట్ కంపెనీలను మూయించేస్తాను'

'అలాచేస్తే ఎంత మందికి నష్టం సంభవిస్తుందో తెలుసా నీకు?'

'ఏమీ నష్టం సంభవించదు'

'సిగరెట్ కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులందరికీ జీవనాధారం లేకుండా పోదా?'

'వాళ్ళకు ఉద్యోగాలు కల్పించడానికి నూతన పరిశ్రమలు నెలకొల్పాలి'

'ఏమిటో నీదంతా పిచ్చివాదన'

'నాది పిచ్చివాదం అసలే కాదు. చూడండీ! దేశంలో అన్నిరకాల ఆహారధాన్యాలు చాలినన్ని లేక ఎందరో ఎన్నో రోగాలకు గురవుతున్నారు. పొగాకు పండించే భూముల్లో ఆహారధాన్యాలు పండిస్తే దేశంలో వున్న ఇంకా ఎక్కువ మందికి మంచి ఆహారం దొరుకుతుంది. వాళ్ళ ఆరోగ్యం ఆయుస్సు పెరుగుతుంది. పొగతో రోగాలకు గురయ్యే వాళ్ళ సంఖ్య కూడా తగ్గుతుంది. పొగాకు పండించకపోతే సిగరెట్ కంపెనీలు, బీడీకంపెనీలు మూతబడుతాయి. అందులో పనిచేసే కార్మికులు వ్యవసాయ రంగంలోకో మరే ఇతర రంగంలోకో వెళ్ళి పనిచేస్తారు అప్పుడు దేశం మరింత ప్రగతి సాధించదా?'

'సాధిస్తుంది, సాధిస్తుంది' అన్నారు శ్రీవారు. అది నిజాన్ని అంగీకరించడమో వెక్కిరించడమో తెలుస్తూనే వుంది.

శ్రీవారు సిగరెట్టు తీసి వెలిగించారు.

'నేను చెప్తున్నదేమిటి? మీరు చేస్తున్నదేమిటి?' కోపంగా అన్నాను.

'పొగవస్తువుల తయారీ వ్యతిరేకోద్యమం లేవదీసి బీడీ కంపెనీలను, సిగరెట్ కంపెనీలను మూయిస్తానన్నావుగా! మూయించు అప్పుడే నేను సిగరెట్లు త్రాగడం మానుకుంటాను' అని పకపకా నవ్వసాగారు.

'నవ్వుతారెందుకు? నేను తలుచుకుంటే ఉద్యమం లేవదీస్తాను. కంపెనీలను మూయించేస్తాను'

'నువ్వలాంటి ప్రయత్నానికి పూనుకుంటే కంపెనీవాళ్ళుగానీ, ప్రభుత్వం వాళ్ళుగానీ ఊరుకుంటారా?'

'ప్రభుత్వమంటే నాకు మరో విషయం జ్ఞప్తికి వస్తున్నది. సిగరెట్లు తయారు చేయకూడదని ప్రభుత్వం వాళ్ళే చట్టం తయారు చేయాలి. నేనే గనుక ప్రధాన మంత్రినైతే

మొట్టమొదట 'పొగ త్రాగరాదు' అనే చట్టం తయారు చేస్తాను.

శ్రీవారు సిగరెట్టు నోట్లో పెట్టుకొని పీల్చ సాగారు.

నేను సిగరెట్టు లాక్కొని ముక్కలు ముక్కలుగా చేసేశాను.

♦ ♦ ♦

మరో నెలరోజులు గడచిపోయాయి శ్రీవారు సిగరెట్లు త్రాగడం మానుకోలేదు ఎలా మాన్పించాలో ఆలోచిస్తుండగా ఓ చక్కని ఆలోచన వచ్చింది. ఆలోచన రావడమేమిటి? అలమార్ వద్దకు వెళ్ళడమేమిటి? అందులో వున్న సిగరెట్ డబ్బాలను తీసుకవెళ్ళి పెరట్లో పాతిపెట్టడమేమిటి? నిమిషాలలో చేసేశాను.

ఆరోజు భోజనం చేశాక శ్రీవారు సిగరెట్ డబ్బాలకై వెదకుతుండగా అసలు విషయం చెప్పేశాను. శ్రీవారికి చాలా కోపం వచ్చేసింది. అయినా వారు నన్నేమీ అనకుండా ఆ కోపపు శక్తినంతా కాళ్ళల్లో కేంద్రకరించినట్టుగా గబగబా వీధిలోకి వెళ్ళిపోయారు. పది నిమిషాల తర్వాత తిరిగి వచ్చారు. ఒక చేతిలో కాలుతున్న సిగరెట్లువుంది. మరో చేతిలో సిగరెట్ డబ్బావుంది.

'నేవింత చేస్తే మీరు మళ్ళీ మొదటికే వచ్చారా!' అన్నాను.

'నా ఈ అలవాటును మాన్పించడాని. ప్రయత్నం చేస్తే కలిగే లాభం ఏమీ వుండదుకి సిగరెట్ డబ్బాలను పాతిపెట్టో, కాల్చివేశో నా అలవాటును మాన్పించడానికి ప్రయత్నం చేస్తే నీ ప్రయత్నం సఫలం కాకపోగా మనం ఆర్థికంగా ఇంకా ఎక్కువగా నష్టపడుతాం' అన్నారు.

'కుక్కతోక వంకర' అనుకున్నాను మనసులో కాని నా ప్రయత్నం విరమించదలచుకోలేదు' చూడండీ! రంగారావుగారని మానాన్న స్నేహితు డొకాయన వుండేవారు. ఆయనకు సిగరెట్లు త్రాగే అలవాటు వుండేది. మా నాన్న ఈ సిగరెట్లు త్రాగడం వల్లనే క్షయవ్యాధి వచ్చిందని తెలుసుకొని, ఆయన సిగరెట్లు త్రాగడం మానుకున్నారు. మనస్సులో మానివేద్దా



"అనంతరాగాలు" చిత్రంలో రాజలక్ష్మి.

టుని వుండాలే గానీ మానివేయడం అసాధ్యం కాదు' అన్నాను.

'కావచ్చు కాని నేను మానివేయలేక పోతున్నాను'

♦ ♦ ♦

ఆరోజు నా స్నేహితురాలు డాక్టర్ జయశ్రీ మా ఇంటికి వచ్చింది. ఆమె ఈ ఊళ్ళోనే ఉద్యోగం చేస్తూవుంది. ఆమెకు ఇంకా పెళ్ళి కాలేదు. పనిలేనప్పుడు, ఏమీ తోచనప్పుడు మా ఇంటికి వస్తూ వుంటుంది. నేను కూడా అప్పుడప్పుడు ఆమె ఇంటికి వెళ్ళి కాసేపు మాట్లాడి వస్తుంటాను. జయశ్రీ మావారితో చనువుగా మాట్లాడుతుంది. మావారు జయశ్రీని 'సిస్టర్' అంటూ ఏదో ముచ్చట చెప్తూనే వుంటారు.

జయశ్రీకి కాఫీ అందించాను. ఆమె త్రాగుతుండగా ఆమెతో ఇలా చెప్పాను.

'జయా! మా వారికి సిగరెట్లు త్రాగే వ్యసనం వుంది. వారికి నేనెన్నోసార్లు త్రాగవద్దని చెప్పాను. నాకు తెలిపినంత వరకు సిగరెట్లు త్రాగడం వలన ఎన్ని నష్టాలు కలుగుతాయో అన్నీ వివరించి చెప్పాను అయినా వారు మానడం లేదు. సిగరెట్లు త్రాగడం వలన ఎన్ని నష్టాలు కలుగుతాయో నువ్వు వివరించి చెప్పు అప్పుడయినా వారు మానుతారేమో చూద్దాం 'జయశ్రీతో నేనిలా చెప్తుండగానే శ్రీవారు వచ్చారు. రాగానే జయశ్రీతో సంభాషణ ప్రారంభించారు. జయశ్రీ హాస్పిటల్ విషయం చెప్తుండగా శ్రీవారు సిగరెట్టు వెలిగించబోయారు. జయశ్రీ వారించింది. శ్రీవారు ఏమనుకున్నారో ఏమోగానీ సిగరెట్ వెలిగించడం మానుకున్నారు. జయశ్రీ ఏదో కథ చెప్తున్నట్టుగా మొదలు పెట్టి సిగరెట్లు వలన కలిగే నష్టాలను వివరించి చెప్పి ముగింపుగా ఈ విధంగా చెప్పింది 'పొగత్రాగే అలవాటున్న చాలా మంది ఊపిరితిత్తులు దెబ్బతినడం వలన మరణిస్తారు. పొగత్రాగే వారికి లంగ్ క్యాన్సర్ సాధారణంగా వస్తుంటుంది. ఇంతేకాక శ్వాస క్రియకు సంబంధించిన క్రానిక్ బ్రాంకైటిస్ మరియు క్రానిక్ లారింజైటిస్ వ్యాధులకు కూడా పొగత్రాగేవారు గురయ్యే ప్రమాదం వుంది. పైప్స్ ఉపయోగించే వారిలో పెదాలకు పెప్టిక్ అల్సర్స్ అనబడే జీర్ణకోశంలో కురుపులు పుట్టవచ్చు స్మోకింగ్ వలన గుండెకు సంబంధించిన వ్యాధులు వస్తుంటాయి. అంతేకాకుండా కంటి చురుకుదనం తగ్గి దృష్టిలోపం కూడా సంభవిస్తుంది అందువలన పొగత్రాగే దురలవాటును మరెలాగైనా మానుకోవాలి. రోజుకు నలభై, యాభై సిగరెట్లు త్రాగే మీరు రోజుకు ఒక సిగరెట్ చొప్పున తగ్గిస్తూ మానినా నలభై యాభై రోజుల్లో పూర్తిగా మానుకోవచు...'

'మానుకుంటాను తప్పని సరిగా మానుకుంటాను' ప్రతిజ్ఞ చేస్తున్నట్టే అన్నారు శ్రీవారు.

నలభై రోజులూ, యాభై రోలూ కాదు అరవై రోజుల తర్వాత కూడా శ్రీవారు సిగరెట్లు మానలేదు. డాక్టర్ జయశ్రీ చెప్పిన రోగాల పేర్లన్నీ నా మనస్సులో మెదలుతూనే వున్నాయి శ్రీవారు ఏ భయంకర రోగానికి గురవుతారో అనే భయం అధికం కాసాగింది.

'సిగరెట్లు త్రాగనని ఒట్టువేసి చెప్పండి' అన్నాను శ్రీవారితో.

'శారదా! ప్లీజ్ కొన్ని రోజులు ఓపిక పట్టు సిగరేటును త్రాగకుండా వుండగలిగే మనో నిగ్రహం కలిగాక నీమీద ఒట్టు వేస్తాను'

(సశేషం)